## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది: 06-08-2009 గురువారం ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 29-07-2009.

సె క్ర ట రీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/132- ది.27-06-09 శనివారము ఉదయం గం.10.30 ని.లకు, ది: 29-06-09 సోమవారము ఉదయం గం.11.00లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశముల తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/133- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/134-మున్సిపల్ సాలిడ్ వేస్ట్ నిర్వహణకు, వ్యాపార సంస్థలు మరియు యిళ్ళ నుంచి యూజర్ ఛార్జీ వసూలు చేయుట గురించి సుప్రీమ్ కోర్టు వారి ఆదేశముల మేరకు మున్సిపల్ సాలిడ్ వేస్ట్ రూల్సు **2000** ప్రకారము నిర్వహించ వలెనన్న చెత్త నిర్వహణ ఖర్చులు అనూహ్యముగా పెరిగినందున ఖర్చు టన్నుకు రూ.**600/-**లు, రాబడి (డి అండ్ ఓ ట్రేడ్ రూపేణా మరియు కన్సెర్వెన్సీ టాక్స్ ద్వారా) రూ.**200/-**లు అయినందు వలన భవిష్యత్తులో చెత్త నిర్వహణ వ్యయము యింకనూ పెరగనున్నందున ఆపరేషన్ మరియు మెయింటనెన్స్‌కు సరిపడు ధనము నగరపాలక సంస్థపై అధిక భారము పడకుండా సమకూర్చుకొనవలసిన ఆవశ్యకత వున్నది.

అందువలన యూజర్ ఛార్జెస్ రూపేణా, వ్యాపార సంస్థల నుండి (డి అండ్ ఓ ట్రేడ్ పరిధిలోనికి వచ్చు) మరియు యింటి యజమానుల నుంచి కూడా వసూలు చేయవలెనని నిర్ణయించి రుసుమును రాబట్టు విధమును కౌన్సిల్ వారి ముందు వారి ఆమోదము కొరకు వుంచడమైనది. నగరములో గల **21,053** వ్యాపార సంస్థల నుంచి మరియు **1,57,214** హౌస్ అసెస్‌మెంట్స్‌ను వివిధ తరగతులుగా విభజించి వారిపై మధించిన యూజర్ ఛార్జెస్ క్రింది విధముగా పట్టికలో తెలుపుట జరిగినది.

వ్యాపార సంస్థలు – యూజర్ ఛార్జెస్ – ప్రజారోగ్య శాఖ

| క్రమ సంఖ్య | వాణిజ్యపరమైన యూనిట్ల సంఖ్య | నిర్దేశించబడిన రేటు నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ.(లక్షలలో) |
|---|---|---|---|---|
| 1 | 9,340 | 50/- | 4,67,000/- | 56,04,000/- |
| 2 | 7,808 | 100/- | 7,80,800/- | 93,69,600/- |
| 3 | 1,467 | 200/- | 2,93,400/- | 35,20,800/- |
| 4 | 1,564 | 500/- | 7,82,000/- | 93,84,000/- |
| 5 | 747 | 1,000/- | 7,47,000/- | 89,64,000/- |
| 6 | 13 | 1,500/- | 19,500/- | 2,34,000/- |
| 7 | 114 | 2,000/- | 2,28,000/- | 27,36,000/- |
| Total : | 21,053 | | 33,17,700/- | 3,98,00,000/- |

యింటి పన్ను – యూజర్ చార్జెస్ – రెవిన్యూ శాఖ

| క్రమ సంఖ్య | స్లాబ్ | అసెస్మెంట్ సంఖ్య | ప్రతిపాదించిన రేటు శాతములో | షుమారు యూజర్ ఛార్జెస్ నెలకు రూ. | షుమారు యూజర్ ఛార్జెస్ సంవత్సరమునకు రూ. (లక్షలలో) |
|---|---|---|---|---|---|
| 1 | 0-400 | 81,714 | 5% | 5/- | 16,00,000/- |
| 2 | 400-800 | 30,000 | 10% | 10/- | 36,00,000/- |
| 3 | 800-1200 | 15,500 | 20% | 35/- | 62,00,000/- |
| 4 | Above 1200 | 30,000 | 30% | 75/- | 3,00,00,000/- |
| Total : | | 1,57,214 | | | 4,14,00,000/- |

(ఆర్.సి.ఎఫ్.1-163019/2008)

(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.416, తేది: 29-12-2008 మరియు తీర్మానము నెం.7, తేది: 27-06-2009 లందు వాయిదా వేయడమైనది)

4/135- నగరపాలక సంస్థ, విజయవాడ వారి ఆధ్వర్యములో నిర్వహించబడుచున్న టి.వి.రాఘవయ్య మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కును మరియు కొత్త వంతెన నుండి, అల్లూరి సీతామరాజు వంతెన వరకు వున్న రైవస్ కాల్వ కుడి గట్టుపైన వున్న స్థలమును పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యముతో (PPP) బిల్డ్, ఆపరేట్ మరియు ట్రాన్స్ఫర్ (B.O.T) పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ ఎకో-థీమ్ పార్కుగా అభివృద్ధి చేయు విషయమును కౌన్సిల్ వారి ముందు వుంచడమైనది.

టి.వి.రాఘవయ్య మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ పార్కు బందరు కాల్వ రెండు గట్లపై అనగా యం.జి.రోడ్డు వైపు మరియు ఎన్.హెచ్-5 రోడ్డు వైపు వైర్ సస్పెన్షన్ బ్రిడ్జి ద్వారా కలుపబడి మొత్తం 2.87 ఎకరాలలో విస్తరించి వున్నది. అదే విధముగా రైవస్ కాల్వ కుడి గట్టుపై కొత్త వంతెన నుండి సీతారామరాజు వంతెనల మధ్య వున్న స్థలము 2.00 ఎకరములలో విస్తరించి వున్నది. ఈ పార్కు స్థలములు నగరములోని ప్రధాన వ్యాపార కూడళ్ళకు అతి దగ్గరలో వుండి ప్రజలకు అందుబాటులో ఉండుటుచే, ఈ పార్కులను కొన్ని నూతన ఆలోచనలతో ఎకో-థీమ్ పార్కులుగా అభివృది చేసినచో ఒక మంచి ఆట విడుపు స్థలములుగా ప్రజలకు ఉపయోగపడుచూ, నగరపాలక సంస్థకు మంచి ఆదాయ వనరులుగా ఉండగలవను ఆలోచనతో, నగరపాలక సంస్థకు అదనపు ఖర్చు లేకుండా, అధిక ఆదాయముతో వచ్చు విధముగా ఆ పార్కులను పి.పి.పి.ద్వారా బి.ఓ.టి.పద్ధతిలో అభివృద్ధి పరచుటకు సరైన వ్యాపార నమూనా ఇచ్చుటకు ఆసక్తి వ్యక్తీకరణ కొరకు నోటీసు జారీ చేయడమైనది.

ఈ నోటీసుకు ఈ క్రింది (4) పార్టీల నుండి రాఘవయ్య అంబేద్కర్ పార్కునకు మాత్రమే ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలు అందినవి.

1. మెస్సర్స్: LEPL ప్రాజెక్ట్స్ లిమిటెడ్, బంజారా హిల్స్, హైదరాబాద్.
2. మెస్సర్స్: వైభవ్ ఎంపైర్ ప్రై. లిమిటెడ్, ద్వారకా నగర్, విశాఖపట్నం.
3. మెస్సర్స్: తిరుమల తిరుపతి గ్లోబల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.
4. మెస్సర్స్: ABS ఇన్ ఫ్రాస్ట్రక్చర్ (ఇండియా)ప్రై.లిమిటెడ్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.

వారి ప్రతిపాదనలను ఈ వ్యవహారమునకు సలహాదారుగా వ్యవహరిస్తున్న APITCO, హైదరాబాద్ వారికి పంపగా, వారి నలుగురి ఆసక్తి వ్యక్తీకరణ ప్రతిపాదనలను ఆమోదించుచూ, ఎకో థీమ్ పార్కు అభివృద్ధికి వారి యొక్క వ్యాపార నమూనాలను సమర్పించుటకు ప్రతిపాదనలు కోరు చిత్తు దస్తావేజులను (డ్రాఫ్ట్ ఆర్.ఎఫ్.పి.డాక్యుమెంట్) తయారు చేసి APITCO, హైదరాబాద్ వారు పంపియున్నారు.

కనుక ఈ రాఘవయ్య - అంబేద్కర్ పార్కు మరియు రైవస్ కాల్వ కుడి గట్టుపై కొత్త వంతెన నుండి అల్లూరి సీతారామరాజు వంతెన వరకు వున్న స్థలములను ఎకో థీమ్ పార్కులుగా పి.పి.పి. ద్వారా బి.ఓ.టి.పద్ధతిలో అభివృద్ధి చేయుటకు తగు నిర్ణయమునకు కౌన్సిల్ ముందు ఉంచడమైనది. (Rc.H1-132645/2008)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.94, తేది: 29-06-2009 నందు వాయిదా వేయడమైనది)

5/136- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకు గాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతము నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఋణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.8-3-2006 నందు CDP ఆమోదిస్తూ, రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ అంగీకరిస్తూ కమీషనరు గారు మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరపున మెమోరాండం ఆఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచూ, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు కమీషనరుగారు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదం పొందిన తరువాత అమలు చేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు రూ.743.32 కోట్లు మంజూరు కాబడినవి. JNNURM పథకములో మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మంజూరు కాబడినవి.

కేంద్ర ప్రభుత్వ సూచనల ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారు జి.వో.యం.యస్.నెం.394MA (UBS) తేది.27-7-2006 నందు JNNURM పథకము క్రింద State Level Nodal Agency (SLNA) ను ఏర్పాటు చేయుచూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు విడుదల చేయు నిధులు కొంత భాగముతో రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల వారు విడుదల చేయు నిధులను గ్రాంట్-కమ్-లోన్ క్రింద స్థానిక సంస్థలకు విడుదల చేయుటకు నిర్ణయించినారు. ఇందులోని అప్పు భాగముకు 7.50 శాతము వడ్డీతో 15-20 సం.లలో తిరిగి చెల్లించవలసియున్నది. మరియు మొదటి 3-5 సం.ముల వరకు అప్పు తీర్చుటకు మారిటోరియం విధించినారు మరియు ఈ నిధులు క్రింది

తెలిపిన విధముగా కొంత గ్రాంటుగాను మరియు కొంత అప్పుగాను విడుదల చేయుదురు.

| స్కీమ్ | గ్రాంట్ (%) | అప్పు (%) |
|---|---|---|
| UI&G (JNNURM) | | |
| సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ (SWM), వాహనములు మరియు లాండ్ ఫిల్ మినహాయించి | 90 | 10 |
| త్రాగు నీరు, (సోర్స్ ఆగ్‌మెంటేషన్ కాకుండ) భూగర్భ మురుగు నీటి పథకము మరియు డ్రైయిన్ల నిర్మాణము | 80 | 20 |
| సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంటు క్రింద వాహనములు, శానిటరీ లాండ్ ఫిల్, నీటి సరఫరా ఆగ్‌మెంటేషన్, అర్బన్ రెన్యువల్ మరియు హెరిటేజ్ ప్రిజర్వేషన్. | 80 | 20 |
| ట్రాఫిక్ మరియు ట్రాన్స్‌పోర్టు సెక్టార్ | 60 | 40 |
| BSUP (JNNURM) / IHSDP | | |
| స్లమ్ ఏరియాలో మౌళిక సదుపాయము అభివృద్ధి చేయుట | 100 | - |
| హౌసింగ్ | 50 | 50 |

APUFIDC వారు ఈ దిగువ పేర్కొనబడిన 4 ప్రాజెక్టులకు డ్రాఫ్ట్ అగ్రిమెంట్ పంపించి అగ్రిమెంట్ చేసి పంపించవలసినదిగా కోరియున్నారు. JNNURM వారి గైడ్‌లైన్స్ ప్రకారము రాష్ట్ర ప్రభుత్వము వారు ఈ నాలుగు ప్రాజెక్టులకు పరిపాలనా ఆమోదము ఈ క్రింది తెలిపిన విధముగా మంజూరు చేయడమైనది.

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు | జి.ఓ.నెం. | ప్రాజెక్టు విలువ | కేంద్ర ప్రభుత్వ వాటా (50%) | రాష్ట్ర ప్రభుత్వ వాటా (20%) | నగరపాలక సంస్థ వాటా (30%) |
|---|---|---|---|---|---|---|
| 1 | పట్టణములో స్టార్మ్ వాటర్ డ్రయిన్‌లు నిర్మించుట. | 5 MA, తేది.03-01-07 | 4912.00 | 2456.00 | 982.40 | 1473.60 |
| 2 | పట్టణములో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 969 MA, తేది.30-08-06 | 5656.00 | 2828.00 | 1131.00 | 1697.00 |
| 3 | పట్టణములో నీటి సరఫరా ఏర్పాటు చేయుట. | 970 MA, తేది.30-08-06 | 3548.00 | 1774.00 | 709.60 | 1064.40 |
| 4 | హౌసింగ్ బోర్డు కాలనీ, గుణదల మరియు దేవి నగర్ ఏరియాలలో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 383 MA, తేది.20-03-07 | 1985.00 | 992.50 | 397.00 | 595.50 |

పై పథకములకు విడుదల అగు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల గ్రాంట్లు మరియు లోను వివరములు:

రూ. లక్షలలో

| క్రమ సంఖ్య | ప్రాజెక్టు | కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వముల ద్వారా సమకూరు నిధులు | గ్రాంటు భాగము | అప్పు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | పట్టణములో స్టార్మ్ వాటర్ డ్రయిన్‌లు నిర్మించుట. | 3438.40 | 2750.71 | 687.69 |
| 2 | పట్టణములో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 3959.20 | 3167.36 | 791.84 |

| 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|
| 3 | పట్టణములో నీటి సరఫరా ఏర్పాటు చేయుట. | 2483.60 | 1986.88 | 496.72 |
| 4 | హౌసింగ్ బోర్డు కాలనీ, గుణదల మరియు దేవి నగర్ ఏరియాలలో UGD సౌకర్యము ఏర్పాటు చేయుట. | 1389.50 | 1111.60 | 277.90 |

పై ప్రాజెక్టులకు APUFIDC వారితో అగ్రిమెంట్ చేసిన తరువాతనే ఈ పథకములోని 3 మరియు 4వ విడతల సొమ్ము విడుదల అగును. కావున పైన పేర్కొనబడిన 4 ప్రాజెక్టుల రివాల్వింగ్ ఫండ్ యొక్క వివరములు కౌన్సిలు వారి ముందుంచుచూ, APUFIDC వారితో అగ్రిమెంట్‌చేయు విషయమును కౌన్సిలు వారి ముందుంచటమైనది. ఇదే విధముగా మిగిలిన 15 ప్రాజెక్టులలో అగ్రిమెంటు చేయుటకు తీర్మానించు విషయము కౌన్సిలు వారి ముందుంచటమైనది. (Rc.No.10196/JNNURM/2006)
(కార్పోరేషన్ వారి తీర్మానము నెం.129, తేది: 29-06-2009 నందు వాయిదా వేయడమైనది)

6/137- శ్రీ షేక్ కరీముల్లా, 33వ డివిజన్ కార్పోరేటర్ తన ప్రతిపాదనలో 33వ డివిజన్, విద్యాధరపురం క్వారీ సెంటర్ నుండి పెద్ద సాయిబాబా గుడి మార్గానికి వర్ల యుగంధర్ మార్గ్‌గా పేరు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించియున్నారు.

దీన్నిపై ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారు తమ తీర్మానము నెం.16/50, ది.6-10-07 గల తీర్మానములో ప్రతిపాదన ఆమోదించియున్నారు.

కావున 33వ డివిజన్‌లో విద్యాధరపురం క్వారీ సెంటర్ నుండి పెద్ద సాయిబాబా గుడికి వెళ్ళు మార్గానికి "వర్ల యుగంధర్ మార్గ్" గా నామకరణము చేయుటపై కార్పోరేషన్ వారి నిర్ణయము కోరుచూ వుంచిన ఆఫీసు సూచన చదవడమైనది. (Rc.No.G7-55302/07).

7/138- కేంద్ర ప్రభుత్వ పథకమైన జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ (JNNURM) ద్వారా ఆర్థిక సహాయము పొందుటకుగాను విజయవాడ పట్టణ అభివృద్ధి ప్రణాళిక (CDP) రూ.7300 కోట్లకు తయారు చేయబడి కౌన్సిలు వారి ఆమోదం పొందుట జరిగినది. ఈ ప్రణాళిక కేంద్ర ప్రభుత్వము వారిచే ఆమోదించబడినది. ఈ ప్రాజెక్టు నిబంధనల ప్రకారము 50 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వ గ్రాంటుగా, 20 శాతం నిధులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి రుణ సహాయముగా మరియు 30 శాతము నిధులు నగరపాలక సంస్థ భరించవలసియున్నది.

కౌన్సిలు వారు రిజల్యూషన్ నెం.951, తేది.08-03-2006 నందు CDP, రిఫార్మ్ యాక్షన్ ప్లాన్ మరియు గౌరవనీయులైన మేయరు గారు కార్పోరేషన్ తరపున మెమోరాండం అఫ్ అగ్రిమెంట్ సంతకము చేయుటకు ఆమోదించుచూ, కార్పోరేషన్ భరించు 30 శాతము నిధులను సమకూర్చుకొనుటకు ఇతర ఆర్థిక సంస్థలతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపి కౌన్సిలు ఆమోదం పొందిన తరువాత అమలుచేయుటకు తీర్మానించియున్నారు.

ఇప్పటి వరకు UIG పథకము క్రింద 11 ప్రాజెక్టులు రూ.675.33 కోట్లు మరియు BSUP ప్రాజెక్టుల పథకము క్రింద 8 ప్రాజెక్టులు (రూ.743.32 కోట్లు) మంజూరు కాబడినవి. JNNURM పథకము క్రింద మొత్తం 19 ప్రాజెక్టులు రూ.1418.65 కోట్లకు మజూరు కాబడినవి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వముల ద్వారా ఇప్పటి వరకు రూ.266.14 కోట్లు నిధులు విడుదల చేసినారు. ఇప్పటి వరకు కార్పోరేషన్ రూ.384.23

కోట్లు ఖర్చు చేయడమైనది. ఈ ప్రాజెక్టులకు కార్పోరేషన్ వాటాగా రూ.328.62 కోట్లు భరించవలసియున్నది. ఇప్పటి వరకు పైన ఖర్చు చేసిన మొత్తములో కార్పోరేషన్ వాటాగా సుమారు రూ.120.00 కోట్లు ఖర్చు చేయడమైనది. ఇంకను సుమారు రూ.210.00 కోట్లను కార్పోరేషన్ భరించవలసి యున్నది. నగరపాలక సంస్థ భరించు నిధుల కొరకు వివిధ ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపగా హడ్కో (HUDCO) వారు రూ.150 కోట్లు రుణ సహాయము చేయుటకు అంగీకరించినారు. అందుపై 125% విలువ గల ఆస్తులను వారికి హామీగా ఉంచవలసియున్నది. ప్రస్తుతం కార్పోరేషన్ నందు తగినంత నిధులు లేకపోవుట వలన హడ్కో వారి రుణ సహాయము సత్వరమే అవసరమై వున్నది. కావున HUDCO వారి రూ.150 కోట్ల ప్రపోజల్ ప్రస్తుత వడ్డీ రేటు (Floating rate) 9.75% పై 15 సంవత్సరముల కాలమునకు నగరపాలక సంస్థ ఆస్తుల హామీతో అవసరమైన మేరకు వాయిదాల ప్రకారము తీసుకొను విషయముపై కమీషనర్ గారికి HUDCO వారితో ఒప్పందము చేసుకోనుటకు ఈ విషయమును కౌన్సిల్ వారి ముందుంచటమైనది.

(File No.10196/JNNURM/2006)

8/139- ది.03-07-2009న విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 రెవిన్యూ సెక్షను నందు పనిచేయుచున్న శ్రీ పి.వి.యస్. రాఘువేంద్ర రావు, సీనియర్ అసిస్టెంటు మరియు శ్రీ యస్.ఎన్.మూర్తి, బిల్లు కలెక్టరుల అర్జీని చదవడమైనది.

శ్రీ పి.వి.యస్.రాఘువేంద్ర రావు, సీనియర్ అసిస్టెంటు మరియు శ్రీ యస్.ఎన్.మూర్తి, బిల్లు కలెక్టరులు తమ అర్జీల యందు భానూ టవర్స్‌నకు పన్ను సకాలములో విధించలేదని, దాని వలన విజయవాడ నగరపాలక సంస్థకు నష్టము వచ్చినదని సంజాయిషీ కోరడమైనదనియూ, వారు భానూ టవర్స్ సెక్రటరీని కలసి డాక్యుమెంట్లు ఇవ్వమని కోరగా, భానూ టవర్స్ సెక్రటరీ డాక్యుమెంట్లు సకాలములో అందించలేక పోయినాడని, డాక్యుమెంట్లు వచ్చిన వెంటనే ది.01-10-2008 నుండి 20 ప్లాట్లకు పన్ను విధించడము జరిగినదనియూ తెలిపినారు. మరల అధికారులు తమ పరిశీలన యందు, సదరు ప్లాట్లను ఆగష్టు, సెప్టెంబరు నెలలలోనే స్వాధీనం చేసుకున్నందున పన్నును సరిచేయవలసినదిగా కోరినారు. అధికారుల యొక్క ఆదేశానుసారము పన్నును సరిచేసి, ది.01-04-2008 నుండి రివైజ్డు స్పెషల్ నోటీసులు ఇవ్వడమైనదనియూ, ఆ విధముగా ప్లాట్ల యజమానులు పన్ను చెల్లించడము జరిగినదనియూ, తెలిపినారు. కానీ సీనియరు అసిస్టెంటు మరియు బిల్లు కలెక్టరులకు ఒక్కొక్కరికి ఒక వెయ్యి రూపాయలు జరిమానాను అధికారులు విధించడమైనదనియూ, ఆ యొక్క జరిమానాను చెల్లించడమైనదనియూ, కానీ ఎంక్వయిరీ నిర్వహించి మరల తమకు ఒక ఇంక్రిమెంటు శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేసినారనియూ, సంస్థకు ఏ విధమైన నష్టము జరుగనందున, వారి యొక్క అభ్యర్థన పరిశీలించి, వారిపై జారీ చేసిన ఒక ఇంక్రిమెంటు శాశ్వత ప్రాతిప్రదికపై నిలుపు చేసిన ఉత్తర్వులను నిలుపుదల చేయవలసినదిగా కోరియున్నారు.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, భానూ ఆపార్టుమెంట్సు సెక్రటరీ అధికారులకు ఒక వినతి పత్రము ఇచ్చి, సదరు ప్లాట్లకు పన్ను విధించవలసినదిగా కోరియున్నారు. అందుపై అప్పటి డిప్యూటీ కమీషనరు గారు, సంబంధిత రెవిన్యూ ఇన్స్పెక్టరు మరియు బిల్లు కలెక్టర్ల సంజాయిషీ కోరడమైనది మరియు సంబంధిత అసిస్టెంటు కమీషనరు-3 గారి వివరణ కూడా కోరడమైనది. సంబంధిత అసిస్టెంటు కమీషనరు గారు తమ వివరణ యందు, విచారణ నిర్వహించగా, భానూ అపార్టుమెంట్సు సెక్రటరీ డాక్యుమెంట్లను ఆఫీసు వారికి సమర్పించియుండలేదనియూ, కొన్ని ప్లాట్లు పూర్తిగా మరియు

కొన్ని ప్లాట్లు ఇంతకుమునుపే మరియు కొన్ని ప్లాట్లు ఆగష్టు మరియు సెప్టెంబరు నెలలో ఆక్రమించుకోవడము జరిగినదనియూ, అందు వలన 01-04-2008 నుండి పన్ను విధించవలసియున్నది. కానీ రెవిన్యూ ఇన్స్పెక్టరు మరియు బిల్లు కలెక్టరులు డాక్యుమెంట్లు సకాలములో సమర్పించనందున మరియు పని భారం వలన పన్నును ది.01-10-2008 నుండి విధించడమైనదనియూ, దానిని సరిచేసి ది.01-10-2008 నుండి కాక ది.01-04-2008 నుండి పన్నును 15 రోజుల లోపుగా వసూలు చేయవలసినదిగా, ఎవ్వరైనా ప్లాటు యజమాని ది: 01-04-2008 నుండి చెల్లించుటకు నిరాకరించిన, సదరు పన్నును రెవిన్యూ ఇన్స్పెక్టరు మరియు బిల్లు కలెక్టరుల జీతము నుండి రికవరీ చేయవచ్చునని, మరియు పైన చెప్పిన తప్పునకు రూ.1,000/-లు జరిమానా విధించవచ్చునని తెలిపియున్నారు. ఆ విధముగా అసిస్టెంటు కమీషనరు-3 గారి వివరణ ప్రకారము రూ.1,000/- (రూపాయలు ఒక వెయ్యి మాత్రమే) జరిమానా విధించి, చార్జి మెమోలు ఇవ్వడమైనది. చార్జి మెమోలకు సమాధానము వచ్చిన పిదప ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్సు-20 ప్రకారము (సిసిఎ రూల్సు) విచారణా అధికారిగా అప్పటి డిప్యూటీ కమీషనరు శ్రీ బి.నాగేంద్ర కుమార్ గారిని నియమించడమైనది. సదరు విచారణా అధికారి విచారణ నిర్వహించి, విచారణ రిపోర్టు నందు సంస్థకు జరిగిన నష్టం రాబట్టడమైనదనియూ, మరియు రూ.1,000/-లు జరిమానా కూడా రాబట్టడమైనదనియూ, కానీ సిబ్బందిపై మోపబడిన ఆరోపణలు రుజువు కాబడినందున, వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనవచ్చునని యూ, తెలిపియున్నారు. (విచారణ రిపోర్టును జతపరచడమైనది).

సదరు ఎంక్వయిరీ ఆఫీసరు గారి రిపోర్టును అనుసరించి, సి.సి.ఎ. రూలు నెం.9 ప్రకారము కమీషనరు గారికి గల అధికారం మేరకు శ్రీ పి.వి.యస్. రాఘవేంద్ర రావు, సీనియర్ అసిస్టెంటు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టరు గారికి మరియు శ్రీ యస్.ఎన్. మూర్తి, బిల్లు కలెక్టరు గారికి ఒక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడమైనది.

ఇందు మూలముగా తెలియచేయునది ఏమనగా, శ్రీ పి.వి.యస్. రాఘవేంద్ర రావు, సీనియర్ అసిస్టెంటు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టరు మరియు శ్రీ యస్.ఎన్. మూర్తి, బిల్లు కలెక్టరు గారు భానూ ఆపార్టుమెంట్సు వారికి సకాలములో పన్ను వేయక మరియు డాక్యుమెంట్లు పరిశీలించక, ది.01-10-2008 నుండి మాత్రమే 20 ప్లాట్లకు పన్ను విధించియున్నారు. అధికారులు పరిశీలించి, 20 ప్లాట్ల యజమానులు ఎప్పుడో ఆక్రమించుకొన్నందున, పన్నును ది.01-04-2008 నుండి వసూలు చేయమని ఆదేశించిన తరువాత మాత్రమే వారు పన్నును సరిచేసి, ది.01-04-2008 నుండి వసూలు చేయడము జరిగినది. లేని యెడల ఒక అర్థ సంవత్సరమునకు 20 ప్లాట్లకు రావలసిన పన్ను విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చి యుండేది కాదు మరియు సంస్థకు నష్టము వచ్చే అవకాశము కలదు.

కావున పై విషయములు అన్నీ పరిశీలించి, శ్రీ పి.వి.యస్. రాఘవేంద్ర రావు, సీనియర్ అసిస్టెంటు మరియు రెవిన్యూ ఇన్స్పెక్టరు గారికి మరియు శ్రీ యస్.ఎన్. మూర్తి, బిల్లు కలెక్టరు గారికి ఒక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు సరి అయినవని తెలియచేయడమైనది. దానిపై వారు కౌన్సిలుకు అప్పీలు చేసుకొనియున్నారు. కావున తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది (ఆర్.సి. సి7-163007/2008).

9/140- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన కోర్టు కేసులు హైదరాబాదు నందు గల హైకోర్టు మరియు ఆంధ్రప్రదేశ్ పరిపాలనా ట్రిబ్యునల్ మరియు ఇతర లీగల్ సంస్థలందు వాదించుటకుగాను ప్రస్తుతము ఉన్న శ్రీమతి జి. ఝాన్సీ, స్టాండింగ్ కౌన్సెల్ వారి పదవీ కాలము ది.12-06-08తో ముగిసినందున క్రొత్త స్టాండింగ్ కౌన్సెల్‌ను నియమించు నిమిత్తము ప్రభుత్వము వారిని కోరడమైనది.

అందుపై ప్రభుత్వము వారి రెగ్యులర్ స్టాండింగ్ కౌన్సెల్‌ను నియమించు వరకు లేక తదుపరి ప్రభుత్వ ఉత్తర్వులు వచ్చు వరకు శ్రీమతి జి.ఝాన్సీ, అడ్వకేట్ మరియు స్టాండింగ్ కౌన్సెల్ వారినే కంటిన్యూ చేయుచూ ఉత్తర్వులు జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.951, తేది:15-06-09ను రికార్డు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచడమైనది (ఆర్.సి.ఎల్3-44907/04).

10/141- ప్రభుత్వం వారు జి.ఓ.ఆర్.టి. నెం.878, ది.22-4-09 గల ఉత్తర్వులలో మిల్క్ ఫ్యాక్టరీ వద్ద, విజయవాడ ఫ్లై ఓవర్‌నకు "చనుమోలు వెంకటరావు ఫ్లై ఓవర్" గా నామకరణం చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు మరియు దీనిపై అవసరమైన చర్యలు తీసుకొనవలసినదిగా కోరివున్నారు.

కావున ప్రభుత్వం వారి జి.ఓ.ఆర్.టి. నెం.878, ది.22-4-09ను సమాచారము మరియు రికార్డు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవడమైనది. (ఆర్.సి. నెం.జి7-131944/09).

<u>శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

11/142- విజయవాడ నగరం నదీపరివాహక ప్రాంతం, కృష్ణానదిలో పడి పలువురు ప్రమాదాలకు గురౌవుతూ ఉంటారు. కృష్ణానదిలోపడి ప్రమాదానికి గురైన బాధితులను మరియు మృతదేహాలను వెలికి తీసేందుకు గజ ఈతగాళ్ళు కావలెను. కావున ఆసక్తి ఉన్న కార్పొరేషన్, రెవిన్యూ, ఫైర్, పోలీస్ డిపార్టుమెంట్‌ల నుండి మరియు లోకల్ నిరుద్యోగ యువతకు "లైఫ్ గార్డ్" ట్రైనింగ్ ఇప్పించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

12/143- పెన్షన్ తీసుకొనే వికలాంగులు కొంత మందికి వృద్దుల పెన్షన్, కొంత మందికి వితంతు పెన్షన్ తప్పుగా వస్తున్నవి. వాటిని పరిశీలించి మార్పులు చేసి వారికి వికలాంగ పెన్షన్‌లు ఇప్పించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

13/144- 45వ డివిజన్ మధురానగర్‌లోని రైల్వే ట్రాక్ ప్రక్కన గల రైల్వే స్థలంలో గత 20 సంవత్సరములుగా ఇళ్ళు నిర్మించుకొని చాలా కుటుంబములు నివాసముంటున్నారు. ఇటీవల రైల్వే డిపార్టుమెంటు వారు వారిని ఇళ్ళు ఖాళీచేసి వెళ్ళిపోవలసినదిగా నోటీసులు జారీ చేసినారు. కావున ప్రభుత్వం నిర్మిస్తున్న స్కీములోని ఇళ్ళలో వారికి ఇళ్ళను కేటాయించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

14/145- 45వ డివిజన్ మధురానగర్‌లోని మున్సిపల్ కాంప్లెక్స్ నందు టాయిలెట్స్ మరియు మంచినీటి కుళాయి లేక షాపులు గలవారు షాపులలో పనిచేసే సిబ్బంది, వినియోగదారులు ముఖ్యంగా స్త్రీలు ఇబ్బందులు పడుచున్నారు. షాపులకు ఎదురు ఉన్న ప్రహరీగోడ కూలిపోయింది. కాంప్లెక్స్ లోపలి స్థలం పల్లంగా వుండి, వర్షంవస్తే నీరు నిల్వ వుండి ఇబ్బందులు పడుచున్నారు. కావున కాంప్లెక్స్ ఆవరణలో స్థలం మెరక పోయించి ప్రహరీ గోడ మరమ్మత్తులు చేయించి సున్నాలు వేయించవలసినదిగాను, టాయిలెట్స్, మంచినీటి కుళాయిలను ఏర్పాటు చెయ్యవలసినదిగాను కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

15/146- నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలో చాలా మంది పారిశుద్ధ్య కార్మికులు ఇటీవల రిటైరు అయినారు. దీని వలన నగరంలో పారిశుద్ధ్య పనులకు అంతరాయం ఏర్పడుతుంది. ప్రజా ఆరోగ్య సంక్షేమ దృష్ట్యా సదరు ఖాళీ పోస్టులలో డ్వాక్రా గ్రూపు వర్కర్‌లను నియమించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

16/147- విజయవాడ నగరములో ఉర్దూ మీడియం హైస్కూల్సు మూడు ఉన్నవి. 10వ తరగతి తరువాత విద్యార్ధులకు కాలేజి వసతి లేక ఈ విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోవుచున్నది. ఈ విద్యార్థుల సౌకర్యార్థం నగరంలో "ఉర్దూ జూనియర్ మరియు డిగ్రీ కాలేజి" ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

17/148- గాంధీ నగరంలో జింఖానా క్లబ్ ప్రక్కన గల మైదానానికి స్వతంత్ర మైదాన్‌గా నగరపాలక సంస్థ నామకరణం చేసింది. ఆ మేరకు ఒక బోర్డు కూడా ఏర్పాటు చేశారు. అయినా, ఆ మైదానాన్ని వివిధ కార్యక్రమాలకు ఉపయోగించటమే కాక వారు - నగరపాలక సంస్థ స్వతంత్ర మైదాన్ అని కాకుండా జింఖానా గ్రౌండ్స్‌గా తమ ఆహ్వానాలు, ప్రకటనలలో ప్రచురించటం విస్మయం కల్గిస్తుంది. ఈ పద్ధతిని ఆపి, ఇక నుండి ఆ గ్రౌండ్స్‌ను అద్దెకు గాని, ఉచితంగా వినియోగించుకునే వారు విధిగా నగరపాలక సంస్థ గాంధీ నగర్ స్వతంత్ర మైదాన్‌గా స్పష్టంగా ప్రచురించే విధంగా షరతు విధించాలని, ఆ విధంగా దీనికి తగిన ప్రాచుర్యం కలిగించాలని ప్రతిపాదిస్తున్నాను.

18/149- నగరపాలక సంస్థ పరిధిలో షుమారు 10 ఈ-సేవా కేంద్రాలు కార్పోరేషన్ స్కూళ్ళలో, కార్పోరేషన్ ధనంతో ఈ -సేవా కేంద్రాలు నిర్మించారు. ఈ కేంద్రాల ద్వారా కోట్లాది రూపాయలు వివిధ రకాల బిల్లులు వివిధ శాఖల వారివి వసూలు చేస్తున్నారు.

నగరపాలక సంస్థ ధనంతో నిర్మించి, నిర్వహిస్తున్న ఈ -సేవా కేంద్రాలలో కార్పోరేషన్ పన్నులు యితర రకాల ఛార్జీలు వసూలు చేస్తున్నారు. కానీ అందు కొరకు సర్వీసు ఛార్జీలు సంవత్సరానికి లక్షలాది రూపాయలు చెల్లించుతుంది.

లాభదాయకంగా నడుస్తున్న ఈ-సేవా కేంద్రాల భవనాలకు, నగరపాలక సంస్థకు ఎలాంటి అద్దెలు వసూలు చేయటం లేదు. ఇది సరైన విధానం కాదు. అందువలన నగరపాలక సంస్థ ధనంతో నిర్మించిన అన్ని ఈ-సేవా కేంద్రాల నుండి మార్కెట్టు రేటున అద్దె విలువ ప్రాతిపదికన వాటి వాటి వైశాల్యాన్ని బట్టి అద్దెలు నిర్ణయించి, ఈ-సేవా కేంద్రాల డైరక్టరేటు నుండి వారు వినియోగించుకున్న కాలం నుండి అద్దెలు వసూలు చేయవలసిందిగాను, అందుకవసరమైన అత్యవసర చర్యలు చేపట్టవలసింది గాను కమీషనర్ గారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

19/150- 2009-2010 సంవత్సరములో బడ్జెట్‌లో చేసిన కేటాయింపుల అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

20/151- బడ్జెట్‌లో ఎస్.సి., సంక్షేమానికి 15%; ఎస్.టి., సంక్షేమానికి 7.5% నిధులు నిబంధనల ప్రకారం కేటాయింపులు చేసినందున, ఆ నిధుల వినియోగానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని తక్షణమే ఎస్.సి., ఎస్.టి., వర్గాల ప్రజలు అత్యధికముగా నివసించే ప్రాంతాల గుర్తింపుకు, ఆ ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా వైద్యం, సంక్షేమ చర్యలకు నిర్దిష్టమైన ప్రతిపాదనలు నెల రోజులలో రూపొందించి కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/152– ఆర్థిక మాంద్యం నేపద్యంలో గృహ నిర్మాణం తగ్గుచున్నందున, గృహ నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు గాను, భవన నిర్మాణ అనుమతులు సందర్భంగా వసూలుచేసే బిల్డింగ్ లైసెన్సు ఫీజులు, డెవలప్‌మెంట్ ఛార్జీలు, బెటర్‌మెంట్ ఛార్జీలు తదితర ఛార్జీలను 50% తగ్గించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/153– విద్యుత్తు ఆదా కొరకు వీధి దీపాల నిర్వహణకు కాంట్రాక్టు తీసుకున్న రియల్ ఎనర్జీ సంస్థ నియమ నిబంధనలు అమలు చేయడంలో వైఫల్యం చెందుచున్నందున, నిబంధనలకు అనుగుణంగా ఆ సంస్థపై వెంటనే తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి కొప్పురపు శ్రీదేవి, 59వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

23/154– విజయవాడ నగరపాలక సంస్థ బడ్జెట్‌లో నగరంలోని మహిళల అభివృద్ధి సంక్షేమానికి 5% నిధులు నిబంధనల ప్రకారం కేటాయింపులు చేసినందున, ఆ నిధుల వినియోగానికి నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలని, నిర్దిష్టమైన ప్రతిపాదనలు నెల రోజులలో రూపొందించి కౌన్సిల్ ముందుంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u> :–

24/155– జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం., పథకంలో భాగముగా జక్కంపూడి నందు సుమారు 120 ఎకరాలలో నిర్మిస్తున్న పేదల గృహ సముదాయమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ॥ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి గౌరవార్థం ''డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నగర్'' గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u> :–

25/156– విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన వివిధ పాఠశాలలందు టీచర్లను బదిలీ చేయడం వలన ఆయా పాఠశాలల్లో ఖాళీ అయిన టీచరు పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

26/157– విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఎన్.యం.ఆర్. కార్మికులకు మినిమమ్ టైమ్ స్కేలు వర్తింపు చేయుట వలన ప్రావిడెంట్ ఎకౌంట్ ఖాతా ప్రారంభించనందున, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం.104 ఫైనాన్స్ (పి.సి.1) డిపార్టుమెంట్, తేది: 31-3-2009 ప్రకారం ఎన్.ఎం.ఆర్. కార్మికులకు వర్తింప చేసిన డి.ఏ.ను ది.01-01-2009 నుండి ది.30-4-2009 వరకు ఎరియర్స్ బకాయిలు వెంటనే వారికి చెల్లించుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

27/158– రవాణా రాజధానిగా, వ్యాపార కేంద్రంగా, రవాణా రంగానికి కీలకంగా వున్న విజయవాడ నగరం, అందులో కృష్ణలంక ప్రాంతం ట్రాన్స్‌పోర్టు రంగంలో ముఖ్యపాత్ర వహిస్తోంది. లారీలకు నెలవుగా వున్న ఈ ప్రాంతంలో పార్కింగ్ సౌకర్యం లేక చాలా యిబ్బంది పడుతున్న నేపద్యంలో ఈ ప్రాంత లారీలకు నగరంలో పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

28/159– ఇటీవల వివిధ డివిజన్లలో పెట్టించిన దరఖాస్తుదార్లకు గ్యాస్ కనెక్షన్ మంజూరు చేసేందుకు, సిలిండర్ల పంపిణీ చేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుచున్నాను.

29/160– రేషన్ కార్డుల కోసం దరఖాస్తుచేసి, ఐరిష్ తీయించుకొన్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**30/161–** పెండింగ్‌లో వున్న పెన్షన్ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ పెన్షన్‌లు మంజూరయ్యేందుకు తక్షణం తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–</u>

**31/162–** విజయవాడ నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

32/163- నగరపాలక సంస్థ 1996లో కేంద్ర ప్రభుత్వ గ్రాంటుతో చేపట్టిన ఆధునిక కబేళా నిర్మాణం అత్యంత దయనీయ స్థితిలో వుండటం దురదృష్టకరం.

నిర్మించిన భవనాలు శిధిలావస్థకు చేరుతుండగా, సేకరించిన యంత్ర సామగ్రి దొంగతనాలకు గురై, తీవ్ర నష్టాలకు గురిచేసింది.

దాదాపు 3 కోట్ల రూపాయల వ్యయం చేసిన యీ నిర్మాణం యీ పథకం అమలులో వైఫల్యాలు, వగైరా అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, రక్షణ వగైరా చర్యలను సమీక్షించి, పథకం సత్వర పని పూర్తికి తీసికోవలసిన అత్యవసర చర్యలను సూచించుటకు కార్పోరేషన్ చట్టములోని సెక్షను-99 క్రింద అడ్‌హక్ కమిటీని వేయాలని ప్రతిపాదించడమైనది. ఈ కమిటీ తన నివేదికను 2 నెలలలోగా అనగా సెప్టెంబరు 2009లోగా కార్పోరేషన్‌కు సమర్పించాలని నిర్ణయిస్తూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

33/164- 57వ డివిజన్ పరిధిలోని ఏ.పి.ఎస్. రెడ్డి రోడ్డులో గల గంగానమ్మ గుడి వద్ద వున్న పార్కునకు శ్రీ వీర్ల బాలరాజు అని నామకరణము చేయుటకుగాను ఆ ప్రాంత ప్రజలు కోరియున్నారు. ఆ ప్రకారముగా పై పార్కునకు వీర్ల బాలరాజు వి.ఎం.సి. పార్కుగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్–అఫిషియో మెంబర్లకు.

నకలు:–స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో–ఆప్టెడ్ మెంబర్లకు,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

ది.06-08-2009 గురువారము ఉదయం గం.10.30 ని.లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశమునకు కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు
***

34/165- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఓపెన్ డెఫికేషన్ నియంత్రించుటకుగాను, విస్తృతముగా మోడరన్ టాయిలెట్స్ బి.ఓ.టి. (బిల్డ్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్) ప్రాతిపదికపై నగరములోని 18 ప్రదేశాలలో మోడరన్ టాయిలెట్స్ నిర్మాణం గావించుటకు టెండర్లు పిలవడమైనది. అందులో సీల్డు టెండర్లు పిలువగా మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ మరియు స్నేహ స్కావెంజర్ వర్కర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ వారలు టెండర్లను దఖలుపరచియున్నారు. 11 ప్రదేశములలో టాయిలెట్స్ నిర్మించుటకు టెండర్లు వచ్చియున్నవి.

పై టెండరుదారులలో అనుభవము రీత్యాను టెండరు నియమ నిబంధనల ప్రకారము టెండరుదారులు వారియొక్క ఆనుభవము, సాంకేతిక నైపుణ్యాము మరియు సంస్థ యొక్క ఆస్తి అప్పుల స్టేట్‌మెంట్‌ను సమర్పించవలసియున్నది. మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు పై మూడు అంశములను తెలుపు స్టేట్‌మెంట్లతో టెండర్లను దాఖలుపరచినారు. మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, వారు హెచ్చు బి.ఓ.టి. పిరియడ్‌నకు టెండరు దాఖలు చేసినందున వారితో నెగోషియేషన్స్ చేయటమైనదనియు నెగోషియేషన్స్ అనంతరము వారికి ఈ దిగువ బి.ఓ.టి. పిరియడ్‌నకు దొడ్లను నిర్మించుకొని నిర్వహణ చేసుకొను పద్ధతిన కేటాయించుటకున్నూ,

| టాయిలెట్ కాంప్లెక్సు నిర్మాణ ప్రదేశము | మెస్సర్స్ టాయిలెట్స్ అండ్ టాయిలెట్స్ ప్రైవేట్ లిమిటెడ్, న్యూ ఢిల్లీ వారు కోట్ చేసిన బి.ఓ.టి పిరియడ్ | నెగోషియేషన్స్ అనంతరము తగ్గించిన బి.ఓ.టి. పిరియడ్ |
|---|---|---|
| అంబేద్కర్ రోడ్డు, సితారా జంక్షన్ రాజు గారి లే-అవుట్ వద్ద | 12 సం.ముల 11 నెలలు | 11 సం.ములు |
| రాజగోపాలాచారి మార్కెట్ ముందు భాగము | 12 సం.ముల 9 నెలలు | 12 సం.ములు |
| సాంబమూర్తి రోడ్, కొత్త వంతెన వద్ద | 18 సం.ములు | 14 సం.ములు |
| చిట్టి నగర్ మట్టా లాజరస్ మున్సిపల్ స్కూలు ప్రక్కన | 18 సం.ములు | 8 సం.ముల 4 నెలలు |
| కేదారేశ్వర పేట రైతు బజారు ప్రక్కన | 11 సం.ముల 9 నెలలు | 11 సం.ములు |
| అమ్మా కళ్యాణ మండపము వద్ద | 11 సం.ముల 4 నెలలు | 11 సం.ములు |
| నియర్ రమేష్ బాబు హాస్పిటల్ | 9 సం.ముల 4 నెలలు | 9 సం.ములు |

ఈ దిగువ పేర్కొనబడిన శానిటేషన్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీవారలు తాము నగరపాలక సంస్థకు చెందిన పలు మరుగుదొడ్లను శుభ్రపరచు పనులు చేసేవారమని వారు వారి యొక్క అనుభవము మరియు సాంకేతిక నైపుణ్యాము సంబంధించి టెక్నికల్ యింజనీర్ల సహాయముతో టైప్ డిజైన్స్ మరియు నిర్మాణ సమయములో యింజనీరు గైడ్‌లైన్స్ ప్రకారము దొడ్లను నిర్మించగలవారమని మరియు సంఘ సభ్యుల ద్వారా నిర్మాణమునకు అవసరమైన నిధులను

సమకూర్చుకొనగలవారమని దొడ్ల నిర్మాణ పనులను అప్పగించవలసినదిగా కోరినందున వారికి ఈ దిగువ ప్రదేశాలలోని దొడ్ల నిర్మాణ పనులు సదరు సంస్థలకు అప్పగించుటకునూ,

| టాయిలెట్ కాంప్లెక్సు నిర్మాణ ప్రదేశము | శానిటేషన్ వర్కర్స్ వెల్ఫేర్ సొసైటీ వారి పేరు | కోట్‌చేసిన బి.ఓ.టి. పిరియడ్ |
|---|---|---|
| కొత్తపేట పాడి స్ట్రీట్ | సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 10 సం.ములు |
| గణపతిరావు రోడ్డులోని కృష్ణవేణి మార్కెట్టు వద్ద | సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ | 9 సం.ములు |
| రాంగోపాల్ స్ట్రీట్, 1 టౌన్ | స్వస్తిక్ శానిటేషన్ వెల్ఫేర్ సొసైటీ | 8 సం.ములు |
| రాణిగారితోట ఉడా పార్కు వద్ద | స్నేహ స్కావెంజర్ వర్కర్స్ వెల్ఫేర్ సర్వీస్ సొసైటీ | 10 సం.ములు |

పై సంస్థలకు మోడరన్ టాయిలెట్స్ నిర్మాణమునకు బి.ఓ.టి. ప్రాతిపదికన ఈ క్రింది షరతులతో అనుమతించుటకునూ కౌన్సిల్ వారి ఆమోదము కోరుతూ వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

1. 75% టాయిలెట్స్ బయటి గోడలు అడ్వర్‌టైజ్‌మెంటునకు ఉపయోగించుటకు
   25% కార్పొరేషన్ వారికి కేటాయించుటకును

2. ఈ క్రింద తెలిపిన యూజర్ ఛార్జీలు వసూలు చేసుకొనుటకు
   ఎ. యూరినల్స్ ఉపయోగించినందులకు రూ.0.50 పైసలు
   టాయిలెట్స్ ఉపయోగించినందులకు రూ.2.00 లు
   స్నానమునకు ఉపయోగించినందులకు రూ.5.00 లు

3. కరెంటు నీటి ఛార్జీలు, డ్రైనేజి ఛార్జీలు మరియు అడ్వర్‌టైజ్‌మెంటు ఛార్జీలు
   పై సంస్థలే చెల్లించుకొనవలయును.

(Rc.F2-132261/09)

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

***

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

35/166- దీపం పథకం లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్లు జాయింట్ కలెక్టరు గారు ఆదేశించిన రేట్లకే కనెక్షన్లు మంజూరు చేయవలసినదిగా గ్యాస్ కంపెనీలకు ఆదేశం ఇవ్వటానికి తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

36/167-డ్వాక్వా గ్రూపు వారికి సంవత్సర కాలముగా పెండింగ్‌లో ఉన్న పావలా వడ్డీ తాలూకా సబ్సిడీని వెంటనే డ్వాక్వా గ్రూపులకు జమ అగుటకు తీసుకోవలసిన చర్యలు వెంటనే చేపట్టగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

37/168- వన్ టౌన్ ప్రాంతములో వర్షపు నీటి ముంపు నివారణకు చిట్టినగర్ జంక్షన్ నుండి నెహ్రూ బొమ్మ సెంటర్ మీదుగా, రమణయ్య కూల్ డ్రింక్ సెంటర్ టు పోస్టాఫీస్ రోడ్డు మీదుగా కెనాల్ రోడ్డు వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్‌ను JNNURM పథకం ద్వారా నిర్మించవలసిందిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

38/169- జి.ఓ.యం.యస్.నెం.104 ప్రకారము జనవరి, 2009 నుండి మార్చి, 2009 వరకు పెంచిన డి.ఎ.ను రెగ్యులర్ ఎంప్లాయీస్‌కు వారికి గల జి.పి.ఎఫ్. ఖాతాకు జమ చేయవలసియున్నది.

విజయవాడ నగరపాలక సంస్థలో గత 17 నుండి 20 ఏళ్లుగా ఎన్.ఎం.ఆర్స్.గా పనిచేయుచున్న వారు జి.ఓ.యం.యస్. నెం.823, తేది: 28-11-2008 ద్వారా టైమ్ స్కేలు పొందియున్నారు. వీరందరికీ జి.పి.ఎఫ్. అక్కౌంట్ లేదనే కారణంగా ఏప్రియల్, 2009 నుండి మాత్రమే పెంచిన డి.ఏ.ను చెల్లిస్తున్నారు.

వీరందరూ టైం స్కేలు ఎంప్లాయీస్ కావున, వీరికి కూడా పెన్షనర్స్‌కు చెల్లిస్తున్నట్లుగా జనవరి, 09 నుండి మార్చి, 09 వరకు గల పెంచిన డి.ఎ.ను నగదు రూపములో చెల్లించాలని, ఆ విధముగా వీలుకాని పక్షములో ఏదైనా సేవింగ్ అక్కౌంట్‌ను ఓపెన్‌చేసి, ఆ అక్కౌంట్‌కు జమ చేయాలని,

జి.ఓ.యం.యస్.నెం.303, ఫైనాన్స్ (పి.సి.1) డిపార్టుమెంట్, తేది:15-10-08 ప్రకారము ఐ.ఆర్. టైమ్ స్కేలు ఎంప్లాయీస్‌కు వర్తింప చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. (పి.ఎఫ్. ఖాతాకు జమ చేయవలసిన మొత్తము నగదు రూపములో చెల్లించవలసినదిగా, ఆ విధముగా వీలుకాని పక్షములో సేవింగ్స్ అక్కౌంట్‌కు జమ చేయవలసినదిగా, నగదు రూపములో చెల్లించవలసిన ఎరియర్ ఎమౌంట్ చెల్లించవలసినదిగా అధికారులను కోరడమైనది) మరియు సి.ఎల్స్‌ను వర్తింప చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజ సరోజ, 19వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

39/170- 19వ డివిజన్ కర్నాటి రామమోహనరావు నగరపాలక సంస్థ స్కూలు ఆవరణ చాలా పల్లంగా ఉండుట వలన వర్షం నీరు నిల్వ ఉండి విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే స్కూలు ఆవరణ గ్రౌండు మెటల్ క్వారీ రబ్బీష్‌తో మెరక చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

40/171- 19వ డివిజన్ కర్నాటి రామోహనరావు ఎలిమెంటరీ స్కూలు నందు బిల్డింగ్ నిర్మాణం జరిగినది. విద్యార్థులకు అవసరమైన మంచినీటికి వాటరు ట్యాంకు లేకపోవడం వలన మధ్యాహ్న భోజన పథకం అమలుకు మరియు సాధారణ స్కూలు అవసరాలకు నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున వెంటనే స్కూలు బిల్డింగ్‌పై సింటెక్స్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

41/172- 19వ డివిజన్ సూర్యారావు పేట, కాళేశ్వరరావు రోడ్డు, బెల్లపు శోభనాద్రి రోడ్డు నుండి డోర్నకల్ రోడ్డు వరకు ఉన్న ప్రాంతంలో వర్షపు నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సైడు డ్రెయిను నిర్మాణం చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.06-08-2009 గురువారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ వెంకట సత్యనారాయణ
3. శ్రీ ముసునూరి సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి తాడి శకుంతల
9. శ్రీమతి నల్లూరు ఉషారాణి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
17. శ్రీమతి కాజా సరోజ
18. శ్రీమతి అఫ్రీన్ సుల్తానా
19. శ్రీ అడపా శేషగిరి
20. శ్రీ కాశీనాధ్ దోనేపూడి
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాధం
23. శ్రీ ఖాదర్
24. శ్రీ పత్తి నాగేశ్వర రావు
25. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
26. శ్రీ తాజ్‌నోత్ దాసు
27. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
28. శ్రీమతి కోళ్ళ సుధారాణి
29. శ్రీ షేక్ కరీముల్లా
30. శ్రీమతి సుఖమంచి శైలజ
31. శ్రీమతి చిలకా సలోమి
32. శ్రీ బోయి సత్యబాబు
33. శ్రీ మహదేవు అప్పాజీరావు
34. శ్రీ నూకల నాగేశ్వర రావు
35. శ్రీమతి మల్లిక బేగం
36. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
37. శ్రీ కునుకు రాజశేఖర్
38. శ్రీమతి వీరమాచినేని లలిత
39. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
40. శ్రీ సామంతపూడి నరసరాజు,
41. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
42. శ్రీ మీసాల రాజేశ్వర రావు
43. శ్రీ దోనేపూడి శంకర రావు
44. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
45. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
46. శ్రీ ఎరుబోతు రమణారావు
47. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
48. శ్రీ గోగుల రమణారావు
49. శ్రీ చిగురుపాటి బాబూరావు
50. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
51. శ్రీమతి మురిపాల సత్యవతి
52. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

1. శ్రీ సంపర రామమోహన రావు
2. శ్రీమతి కడియం చారమ్మ
3. శ్రీ మునీర్ అహ్మద్

సభకు గౌ॥ మేయరు శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు గారు అధ్యక్షత వహించినారు.

**1/132** – ధృవపర్చటమైనది.

**2/133** – ప్రశ్నలు – జవాబులు

**3/134** – విజయవాడ నగరమును పరిశుభ్రంగా తీర్చిదిద్దుట కార్పొరేషన్ ప్రధాన బాధ్యత. శానిటేషన్ నిర్వహణ నిమిత్తం, వివిధ రకాల పన్నుల రూపేణా ప్రజల వద్ద నుండి ఇప్పటికే వసూలు చేస్తున్నందున, ఆఫీసు వారు సూచించిన విధముగా చెత్త సేకరణకు యూజర్ ఛార్జీలు వసూలు చేయుట సమంజసం కాదని భావిస్తూ ఆఫీసు సూచన తిరస్కరించడమైనది.

**4/135 –** పార్కులు ప్రైవేటీకరణపై గతంలో జరిగిన వివిధ విధానాలను క్షుణ్ణంగా పరిశీలించుటకునూ, ఈ అంశముపై పూర్తిగా అధ్యయనంచేసి ప్రజలకు మరింత మెరుగైన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కలుగచేయుటకు తీసుకోవలసిన సూచనలు, సలహాలు ఒక రిపోర్టు రూపంలో కౌన్సిల్‌కు సమర్పించుటకు ఈ అంశమును పార్కులు – సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

**5/136 –** ఈ అంశములో పేర్కొన్న **4** ప్రాజెక్టులకు APUFIDC వారితో ఎగ్రిమెంట్ అగుటకు నిర్ణయిస్తూ మిగిలిన **15** ప్రాజెక్టులకు సంబంధించి హౌసింగ్ నిర్మాణమునకు మంజూరు కాబడిన **4** ప్రాజెక్టులకు ఏ విధమైన అగ్రిమెంట్ APUFIDC తో కారాదని నిర్ణయిస్తూ, **15** ప్రాజెక్టులలో హౌసింగ్‌కు సంబంధించిన **4** ప్రాజెక్టులు మినహాయించి, మిగిలిన **11** ప్రాజెక్టులకు APUFIDC వారితో అగ్రిమెంట్ అగుటకు కమీషనర్ గారికి అధికారమిస్తూ తీర్మానించడమైనది.

పై అంశముపై శ్రీ చిగురుపాటి బాబూరావు, **55**వ వార్డు మెంబర్‌గారు ఈ క్రింది సవరణ తీర్మానమును ప్రవేశపెట్టగా, శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు మెంబర్, శ్రీ ఎరుబోతు రమణా రావు, **52**వ వార్డు మెంబర్ మరియు శ్రీ మహదేవు అప్పాజీ రావు, **38**వ వార్డు మెంబరు గార్లు బలపర్చినారు.

<u>సవరణ తీర్మానము</u> **:**

''జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం., అభివృద్ధి పనులకు సంబంధించి **50%** కేంద్ర గ్రాంట్లతో పాటు **20%** రాష్ట్ర ప్రభుత్వం అదనముగా గ్రాంటుగా ఇవ్వాలని కోరుతూ తీర్మానించడమైనది.''

పై సవరణ తీర్మానముపై వాయిస్ ఓటింగ్ పెట్టగా, సవరణకు అనుకూలముగా **19** మంది సభ్యులు, వ్యతిరేకముగా **29** మంది సభ్యులు ఓటుచేసినారు.

కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినదనియూ, ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినదనియూ సభాధ్యక్ష్యల వారైన గౌ॥ మేయరు గారు ప్రకటించినారు.

**6/137 –** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

**7/138 –** ఆఫీసు సూచన ఆమోదించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(ఎం.) సభ్యులు తమ నిరసనను తెలియజేస్తూ, సభ నుంచి వాకౌట్ చేసినారు.

**8/139 –** ప్రథమ తప్పుగా భావించుతూ, సదరు సిబ్బందిపై ఆఫీసు వారు తీసుకున్న క్రమశిక్షణా చర్యలు మానవతా ధృక్పధంతో ఉపసంహరించవలసినదిగా తీర్మానించడమైనది.

**9/140 –** రికార్డు చేయడమైనది.

**10/141–** రికార్డు చేయడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ. సభ్యులు తమ నిరసనను తెలియజేసినారు.

**11/142–** రెవిన్యూ, ఇరిగేషన్ డిపార్టుమెంట్ వారి దృష్టికి తీసుకొని వెళ్లవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**12/143–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**13/144–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**14/145–** సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**15/146–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**16/147–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**17/148–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**18/149–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**19/150–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**20/151–** ఎస్.సి., ఎస్.టి., ల సంక్షేమమునకు కేటాయించినటువంటి నిధులను సక్రమముగా వినియోగపడునట్లుగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**21/152–** విజయవాడ నగర పరిధిలో గృహ నిర్మాణముల వలన వచ్చు ఆదాయము గణనీయంగా తగ్గినందున వ్యక్తిగత గృహ నిర్మాణములను ప్రోత్సహించుటకు, సరళీకృత నియమ నిబంధనలను రూపొందించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది.

**22/153–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**23/154–** నగరంలోని మహిళాభివృద్ధి సంక్షేమానికి కేటాయించినటువంటి నిధులను సక్రమముగా వినియోగపడునట్లుగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**24/155–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**25/156–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**26/157–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**27/158–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**28/159–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**29/160–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**30/161–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**31/162–** ప్రతి స్థాయీ సంఘ సమావేశము నందు ఫైనాన్స్ స్టేట్‌మెంట్ జతచేయబడుచున్నందున శ్వేత పత్రము విడుదల చేయవలసిన అవసరం లేదని భావించుచూ తీర్మానించడమైనది.

**32/163–** ఆధునిక కబేళా అందుబాటులోకి తీసుకురావటానికి సత్వరమే తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుతూ తీర్మానించడమైనది.

**33/164–** ట్రాఫిక్ మరియు స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

**34/165–** వాయిదా వేయడమైనది.

**35/166–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.
**36/167–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**37/168–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**38/169–** కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ తీర్మానించడమైనది.

**39/170–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**40/171–** ప్రతిపాదన ఆమోదించడమైనది.
**41/172–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

సభాధ్యక్షుల వారైన గౌ॥ మేయరు గారు రాత్రి గం.**8.35** ని॥లకు
సభ ముగిసినట్లు ప్రకటించినారు.

సం./– వి. రవీంద్ర,
సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./– ముత్తంశెట్టి వెంకట రత్న బిందు,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ,
విజయవాడ నగరపాలక సంస్థ.